www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 12 నవంబర్ 2022
5
చిత్తూరు



28మందికి కారుణ్య నియామక ఉత్తర్వులు



ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్: కారుణ్య నియామకం కింద ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారు విధి నిర్వహణలో అంకితభావంతో పని చేయాలని కలెక్టర్ యం. హరి నారాయణన్ తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా సచివాలయంలో కలెక్టర్ చాంబర్ నందు జిల్లాలో కారుణ్య నియామకాల కింద ఎంపికైన 27 మంది జూనియర్ అసిస్టెంట్లు, ఒక ఆఫీస్ సబార్డినేట్‌కు నియామకపు ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా కేటాయించిన శాఖల్లో వారి విధులను బాధ్యతతో, సమర్థవంతంగా అంకితభావంతో పని చేసి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎన్. రాజశేఖర్, కలెక్టరేట్ ఏవో కులశేఖర్ ఉన్నారు.

అంటువ్యాధుల విజృంభణ..!

- పారిశుధ్యం పడక
- పెరుగుతున్న డెంగ్యూ కేసులు



ప్రజాశక్తి- చిత్తూరు ప్రతినిధి

వరుసగా కురుస్తున్న వర్షాలకు జిల్లా మొత్తం రొచ్చురొచ్చుగా మారుతోంది. గ్రామీణ పరిసర ప్రాంతాల్లో పారిశుధ్యం పడకేసింది. దీంతో అంటు వ్యాధులు పెరుగుతున్నాయి. ఉమ్మడి జిల్లాల పరిధిలో ఎక్కువగా విషజ్వరాలు పెరుగుతున్నాయి. ఇందులో ముఖ్యంగా డెంగీ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాల్లో కూడా విషజ్వరాలు స్వైర విహారం చేస్తున్నాయి. అధికారులు ఓ లెక్క చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మరిన్ని ఎక్కువగా ఉన్నట్లు వార్తలొస్తున్నాయి.

గ్రామీణ ప్రాంతాల్లో నిధుల కొరత

పంచాయతీల్లో పారిశుధ్యం పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను ప్రభుత్వం ఇతర ఖర్చులకు మళ్లించడం ద్వారా గ్రామాలన్నీ విలవిలలాడుతున్నాయి. హరిత రాయబారులకు కనీసం నెలనెలా వేతనాలు కూడా రావడం లేదు. బ్లీచింగ్, సున్నం, ఇతర సామగ్రి కొనుగోలు చేసేందుకు నిధుల్లేకుండా పోయాయి. ఫాగింగ్ యంత్రాలను ఆయా పంచాయతీలకు సరఫరా చేశారు. గానీ వాటికి కావాల్సిన రసాయనాలు కొనుగోలు చేసేందుకు, పిచికారీ చేయడానికి కూలీ డబ్బులు కూడా లేని పరిస్థితి నెలకుంది. దీంతో పారిశుధ్యం జాడ లేకుండా పోయింది. దీంతో జబ్బులు స్వైర విహారం చేస్తున్నాయి. జనం జ్వరాలతో మంచం పడుతున్నారు.

పెరుగుతున్న జ్వర బాధితులు

వరుసగా కురుస్తున్న వర్షాలకు దోమలు విపరీతంగా పెరుగుతున్నాయి. దీంతో విషజ్వరాలు స్వైర విహారం చేస్తున్నాయి. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లాలో ఏడు మలేరియా కేసులు నమోదయ్యాయి. అలాగే 269 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. అంతే కాకుండా వాతావరణ పరిస్థితులు కలుషితం కావడం వల్ల 8689 మందికి డయేరియా, 976 మందికి టైఫాయిడ్ సోకింది. ఇది ఒక్క ప్రభుత్వాసుపత్రుల్లో నమోదైన కేసులు మాత్రమే. ఇక ప్రయివేటులో నమోదైన కేసుల సంఖ్య దీనికి రెట్టింపు ఉంటుందనేది అంచనా.

పారిశుధ్య చర్యలు తీసుకుంటాం :లక్ష్మీ, డిపిఓ

గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలు తీసుకుంటున్నాయి. ఎక్కడికక్కడ ఫాగింగ్ జరిపిస్తున్నాం. వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకుంటున్నాం.

రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న..

మోడీ గోబ్యాక్..!

సిపిఎం నిరసన ర్యాలీ



మోడి గోబ్యాక్ అంటూ నిరసన తెలియజేస్తున్న సిపిఎం నేతలు

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్

రాష్ట్రానికి న్యాయం చేయకపోగా పదే పదే అన్యాయం చేస్తున్న ప్రధాని మోడీ విశాఖ పర్యటనకు విచ్చేయడాన్ని నిరసిస్తూ చిత్తూరు హై రోడ్ నందు సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ ప్రజలకు ద్రోహం చేసిన బిజెపికి పెద్దపీట వేసి, మోడీకి ఆహ్వానం పలికేందుకు జనసమీకరణ చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఒకవైపు బిజెపి నాయకులు ఆహ్వానం తాము పలుకుతామని చెబుతుంటే, వారికంటే ముందే వైసిపి నాయకులు ఉత్తరాంధ్ర జిల్లాల నుండి జనసమీకరణ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఇంతవరకు రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇవ్వలేదని, విభజన హామీలు నెరవేర్చలేదని, రైల్వేజోన్ ఏర్పాటు చేయలేదని అయినా ప్రధానికి పెద్దపీట ఎందుకు వేస్తున్నారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. సుజల స్రవంతి పనులు జరగడం లేదని, పోలవరం ప్రాజెక్టు పరిధిలో గిరిజనుల గ్రామాలు మునిగిపోతుంటే పట్టించుకోలేదని, పునరావాస నిధులు ఇవ్వకుండా వారికి తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. విశాఖ స్టీలు ప్లాంటు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిస్తే ఇంతవరకు కేంద్రం స్పందించలేదని విమర్శించారు. ప్రధాని మోడీ పర్యటనను స్వాగతించడం అంటే స్టీలు ప్లాంటు అమ్మకాన్ని ఆమోదిస్తున్నారా అనేదాన్ని వైసిపి నాయకులు స్పష్టం చేయాలన్నారు. 700 రోజులుగా ప్లాంటు ఉద్యోగులు, కార్మికులు ఆందోళన చేస్తుంటే కనీసం స్పందనలేదని, నిరసన వ్యక్తం చేసేందుకూ అవకాశం ఇవ్వడం లేదని తెలిపారు. అనుమతి ఇచ్చినట్లే ఇచ్చి మరలా అడ్డుకుంటున్నారని, నిరసన అనే పదం వినపడితేనే రాత్రికి రాత్రి పోలీసులు నాయకుల ఇళ్లముందు వాలిపోతున్నారని, నోటీసులు ఇస్తున్నారని తెలిపారు. సమస్యలపై నోరెత్తే కనీస హక్కు లేకుండా చేశారని విమర్శించారు. రాష్ట్రాభివద్ధి విషయంలోనూ, స్టీలు ప్లాంటు అమ్మకం విషయంలోనూ వైసిపి పాలకులు పైకి ఒకటి చెబుతూ మరొకటి చేస్తున్నారని అన్నారు. కడప స్టీలు ప్యాక్టరీ అతీగతి లేదని, పోర్టులు ముందుకెళ్లడం లేదని, ప్రాజెక్టుల పనులు సాగడం లేదని, ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకుని వైసిపి నాయకులు ప్రధానిని ఈ అంశాలపై ప్రశ్నించాలని కోరారు. వైసిపి నాయకులు వారి పార్టీ ప్లీనరీకన్నా ఎక్కువగా చూస్తున్నారని, ఇదెక్కడి చోద్యమో అర్థం కావడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు క్రాంతి , సురేంద్రన్, చల్లా వెంకటయ్య, చైతన్య, ఈశ్వరయ్య, లోకయ్య, కన్నన్ తదితరులు పాల్గొన్నారు.

కుటీర పరిశ్రమలకు ప్రోత్సాహం




ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్ : రాయలసీమలో ఆహార సంబంధిత కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు అనువైన వాతావరణం ఉందని, రైతులు నేరుగా మార్కెటింగ్ సౌకర్యాన్ని పొందవచ్చని, దీని ద్వారా లాభాలను నేరుగా పొందే అవకాశం ఉంటుందని రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ కార్యదర్శి చిరంజీవి చౌదరి అన్నారు. చిత్తూరులోని మ్యాంగో భవనంలో రాయలసీమ జిల్లాలకు సంబంధించిన ఆహార సంబంధిత ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చిరంజీవి చౌదరి మాట్లాడుతూ జిల్లాలో 857 మంది వివిధ రకాల కుటీర పరిశ్రమల కోసం దరఖాస్తు చేసుకున్నారని, ఇప్పటికి 47 మందికి రుణాలు మంజూరు చేశారన్నారు. జిల్లా లో 19 ఎఫ్ పి ఓ లు పనిచేస్తున్నాయని, కుటీర పరిశ్రమలకు బ్రాండింగ్ కల్పించడంతోపాటు మార్కెటింగ్ వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ కార్యదర్శి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యానవన పంటలలో రాయలసీమ జిల్లాల్లో హార్టికల్చర్ హబ్‌గా అభివద్ధి సాధించామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ తరపున చేపట్టిన పలు కార్యక్రమాలు గురించి డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ డీఎంకే తులసి వివరించారు. చిత్తూరు, తిరుపతి, వైఎస్ఆర్ జిల్లా, అన్నమయ్య జిల్లా, అనంతపురం జిల్లా, సత్యసాయి జిల్లాలకు చెందిన ఉద్యానవన అధికారులతో పాటు పాలు రంగాలలో ఆహార సంబంధిత పరిశ్రమలలో ఉంటున్న ఔ త్సాహిక పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

కాణిపాకం ఆలయ ఈవోగా వెంకటేశు



ప్రజాశక్తి -ఐరాల: కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయ ఈవోగా వెంకటేశును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. ప్రస్తుతం కాణిపాకం ఆలయ ఇన్‌ఛార్జీ ఈవోగా విధులు నిర్వహిస్తున్న రాణా ప్రతాప్‌ను కర్నూలు ఇన్‌చార్జీ డిప్యూటీ కమిషనర్‌గా బదిలీ చేస్తున్నట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు ఎ. వెంకటేశు బుధ, గురువారం లలో కాణిపాకం ఆలయ ఈవో బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం.వెంకటేశు కాణిపాకం ఆలయ ఇన్‌ఛార్జి ఈవోగా 2022, జులై వరకు విధులు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలయ ఈవో వెంకటేశును కడపకు బదిలీ చేస్తూ, ఆ స్థానంలో కాణిపాకం ఆలయ ఇన్‌ఛార్జి ఈవోగా కాకినాడ ఆర్‌జెసిగా విధులు నిర్వహిస్తున్న సురేష్‌బాబును నియమించింది. అయితే ఆలయ ఈవో సురేష్ బాబు కాణిపాకం ఆలయం లో ప్రతి రోజు జరిగే ప్రత్యేక అభిషేకం టికెట్లు ధరలు 750 నుంచి ఏకంగా5000 పెంచి ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఆలయ ఉభయ దార్లు, స్థానికులు, భక్తులనుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. ప్రత్యేక అభిషేకం టికెట్లు ధరలు టికెట్లు పెంపు పై ఆలయ ఈవో సురేష్ బాబు పై శాఖా పరమైన చర్యల్లో భాగంగా బదిలీ వేటు వేసింది. ఆస్థానంలో రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ వారి ప్రధాన కార్యాలయంలో గెజిటెడ్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న రాణా ప్రతాప్ ను కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి ఆలయ ఇంచార్జీ ఈవోగా నియమిస్తూ 2022 ఆగస్టు 7 వతేది రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. రాణా ప్రతాప్ ను తిరిగి కర్నూలు డిప్యూటీ కమిషనర్ గా బదిలీ చేస్తూ ఆస్థానంలో ఎ. వేంకటే శు ను మళ్ళీ రెండోవిడత ఈవోగా నియమించింది.

గుడిపాల పోలీసు స్టేషన్‌లో డిఎస్‌పి తనిఖీలు



గుడిపాల పోలీస్ స్టేషన్‌కు తనిఖీ చేస్తున్న డిఎస్‌పి శ్రీనివాసమూర్తి

ప్రజాశక్తి -చిత్తూరుఅర్బన్: సాధారణ తనిఖీల్లో భాగంగా శుక్రవారం చిత్తూరు డిఎస్‌పి శ్రీనివాసమూర్తి గుడిపాల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది, మహిళా పోలీసులతో మాట్లాడుతూ వారి ఉద్యోగ భాద్యతలను వివరించి ప్రజలతో ఎలా మెలగాలి అనే దానిపై సూచించారు. మండలాలలో జరిగే భూ తగాదాలు గురించి సమాచారం తెలుసుకొని వెంటనే ఎస్‌హెచ్‌ఒ తెలపాలన్నారు.. మహిళల పై జరిగే నేరాలపై, సైబర్ క్రైమ్ గురించి ప్రజలకు అవగాహన సదస్సుల ద్వారా అవగాహన కల్పించి ప్రజలను చైతన్య పరచాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, స్టేషన్ లో వాహనాలను ఒక నెలలో వాటిని డిస్పోజ్ చేయాలని, స్టేషన్ రికార్డ్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ సర్కిల్ సి.ఐ. శ్రీనివాస రెడ్డి, గుడిపాల ఎస్.ఐ. రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

మోడీ హయాంలో రాజ్యాంగానికి ప్రమాదం

కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి క్రాంతి కుమార్ పిలుపు



ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

మోడీ హయాంలో రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందని, దళితులపై దాడులు పెరిగాయని కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి క్రాంతి కుమార్ పిలుపు నిచ్చారు. చిత్తూరు జిల్లా కెవిపిఎస్ మహాసభలు శుక్రవారం చిత్తూరులోని స్థానిక సిఐటియూ కార్యాలయము నందు అన్నూరు ఈశ్వర్ అధ్యక్షతన జరిగింది. ఈ మహా సభలకు ముఖ్య అతిథిగా హాజరైన క్రాంతి కుమార్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో దళితులు సమస్యలపై ఐక్యంగా ఉద్యమించాలని, పలు దళిత గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ, మంచినీళ్లు, స్మశానాలు లేని గ్రామాలు అధికంగా ఉన్నాయని, వాటి కోసం కెవిపిసిఎస్ గతంలో అనేక పోరాటాలు చేసిందన్నారు. గత 22 సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా కె.వి.పి.ఎస్ ఆధ్వర్యంలో చేసిన పోరాటాల ఫలితంగా జస్టిస్ పున్నయ్య కమిషన్ ఏర్పాటు అయిందని గుర్తు చేశారు. ఆ కమిషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి కొన్ని సమస్యలు పరిష్కారం చేసినప్పటికీ ప్రస్తుతం అనేక రకాల సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందని, అందులో భాగంగానే దళితులపై దాడులు పెరుగుతున్నాయని, హత్యలు, అత్యాచారాలు, కులవివక్ష సమస్యలపై, డప్పు కళాకారుల పెన్షన్ సమస్యల పరిష్క రాలకు మార్గదర్శకాలు, రూపకల్పన చేసేందుకు నవంబరు 28, 29 తేదీలలో కర్నూల్ నందు జరగనున్న కెవిపిఎస్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభల్లో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి సురేంద్ర, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వాడ గంగరాజు, చైతన్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఓబుల్ రాజు, చిరంజీవమ్మ, డప్పు కళాకారుల సంఘం నాయకులు కన్నన్, లోకయ్య తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజులు 'ముసురు'

అప్రమత్తంగా ఉండండి : కలెక్టర్



ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఈ నెల 11 నుండి మరో రెండు రోజుల పాటు జిల్లా లో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ యం. హరి నారాయణన్ పేర్కొన్నారు. శుక్రవారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు భారీ వర్ష సూచన ఉన్న కారణంగా వాగులు, వంకలు, చెరువుల వద్ద అప్రమత్తంగా ఉండాలని, నీటి నిల్వ సామర్థ్యం ఎప్పటి కప్పుడు పరిశీలిస్తూ పరిసర ప్రాంతాల్లోని ప్రజల ను అప్రమత్తం చేయాలని సూచించారు. వర్షాల కారణంగా రెవెన్యూ, పోలీస్, విద్యుత్, వైద్య, అగ్ని మాపక శాఖ, ఇరిగేష న్, ఇతర సంబంధిత శాఖల వారు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తిస్తూ ఎక్కడా ఎటువంటి ప్రాణ నష్టం, ప్రమాదాలు జరగకుండా క్షేత్ర స్థాయిలో కూడా సమర్థవంతంగా విధులు నిర్వర్తించా లని సూచించారు. మం డల స్థాయిలోనూ కంట్రోల్ రూమ్ ఏర్పా టు చేయాలని ఎప్ప టికప్పుడు పరిస్థితులను జిల్లా కేంద్రంలో గల కంట్రోల్ రూమ్ కి తెలియజేయాలన్నారు. ఈ కంట్రోల్ రూమ్ లో 24-7 పనిచేసేలా సిబ్బందిని విధులకు కేటాయించాలని సూచించారు.

అబుల్ కలాం ఆజాద్‌కు నివాళి

భారత స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యా శాఖామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని జిల్లా కలెక్టర్ యం. హరినారాయణన్ అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా సచివాలయంలో గ్రీవెన్స్ హాల్ నందు మౌలానా అబుల్ కలాం ఆజాద్, కనకదాసల జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్, డిఆర్ఓ ఎన్. రాజశేఖర్ లు, డిఆర్డిఏ పిడి తులసి, డిఈఓ విజయేంద్ర రావు, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ రబ్బానీ బాష, మైనారిటీ, ఎస్ టి వెల్ఫేర్ అధికారులు చిన్నా రెడ్డి, మూర్తి, బి సి, ఎస్ సి కార్పోరేషన్ ఈ డి లు సుబ్రహ్మణ్యం, నరసింహులు, అడల్ట్ ఎడ్యుకేషన్ ఇంచార్జ్ డిడి మస్తాన్, కలెక్టరేట్ ఏఓ కుల శేఖర్, మైనారిటీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



భవన నిర్మాణాల లక్ష్యాలను చేరుకోవాలి : కలెక్టర్

చిత్తూరు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం గ్రామాభివద్ధి కోసం అత్యంత ప్రాధాన్యతలుగా వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణం చేపట్టిందని, వాటికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అదేవిధంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వస్తున్న అర్జీలను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేసి పనులకు సంబంధించిన సాంకేతిక అనుమతుల కోసం అంచనాలతో వెంటనే పంపాలని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ అన్నారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ జిల్లాలోని సిపిఓ, సీఈవో, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీవోలు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన పనులను కార్యరూపంలో కి వెంటనే తీసుకురావాలని అందుకు సంబంధించిన పనులకు అంచనాలను రూపొందించి సాంకేతిక అనుమతుల కోసం సిపిఓ కార్యాలయానికి అప్లోడ్ సకాలంలో చేయాలని అన్నారు.

నీటి సమస్య లేకుండా పటిష్ట చర్యలు : కమిషనర్



ఎన్‌టిఆర్ జలాశయం నీటి పంపింగ్‌ను పరిశీలిస్తున్న నగర కమిషనర్

చిత్తూరుఅర్బన్: నగరంలో నీటి సరఫరాకు ఎలాంటి అంతరాయాలు లేకుండా చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ డా. జె అరుణ నగరపాలక ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగర కమిషనర్ డా. జె అరుణ శుక్రవారం ఉదయం నగరంలో విస్తతంగా పర్యటించారు. నగరానికి నీటి సరఫరా చేసే పూనేపల్లి ఫిల్టర్ హౌస్ ను పరిశీలించారు. మోటార్ల పనితీరు, నిర్వహణ అంశాలపై ఆరా తీశారు. అనంతరం ఎన్టీఆర్ జలాశయం పంపు హౌస్ లో మోటార్లను పరిశీలించారు. మోటార్ల మరమ్మత్తులు ఎప్పటికప్పుడు వేగంగా పూర్తి చేయాలని, నీటి సరఫరాకు ఆటంకాలు లేకుండా చూడాలన్నారు. నీటిలో క్రమం తప్పకుండా క్లోరిన్ టెస్టులు చేయాలని ఆదేశించారు. మోటార్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. లీకేజీలు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈ ధనలక్ష్మి, డీఈలు వెంకట ప్రసాద్, రమణ శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య, ఏఈలు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పక్కాగా ప్రభుత్వ కార్యక్రమాలు

రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో వేగవంతం చేయాలని నగర కమిషనర్ డా. జె అరుణ చెప్పారు. బుధవారం సాయంత్రం కమిషనర్ నగరపాలక సంస్థ పరిధిలోని వార్డ్ కార్యదర్శులు, వాలంటీర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... ప్రభుత్వ ప్రాధాన్యతా అంశాలైన హౌసింగ్, అర్బన్ రీ సర్వే, మనబడి నాడు నేడు, సుస్థిర అభివద్ధి లక్ష్యాలు తదితర అంశాలపై వార్డుల వారీగా సమీక్ష నిర్వహించారు.

'అద్దెకు విముక్తి.. జగనన్నతోనే అభివృద్ధి'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్

ఇన్నాళ్లు అద్దె భవనంలో నిర్వహిస్తున్న కాపుగున్నేరి సింగల్ విండో కార్యాలయాన్ని సీఎం జగనన్న హయాంలో సొంత భవనంలోకి మార్చడం ఆనందంగా ఉందని స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు. కాపుగున్నేరి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని స్పష్టం చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలో శుక్రవారం కాపు గున్నేరి సింగిల్ విండో భవనాన్ని ఎమ్మెల్యే బియ్యపు మసూద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 ఏళ్ళుగా అద్దె భవనంలో నిర్వహిస్తున్న సింగిల్ విండో కార్యాలయాన్ని అనతి కాలంలోనే సొంత భవన్లోకి మార్చిన ఘనత సీఎం జగన్ దేనని కొనియాడారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తున్న ప్రభుత్వానికి రైతులు,ప్రజలు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. సింగిల్ విండో చైర్మన్ చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం

పిల్లవాడు సహా దంపతులు దుర్మరణం

మృతులు బెంగుళూరు నగరం వాసులు



ప్రజాశక్తి - చిత్తూర్ అర్బన్: చిత్తూరు జిల్లా తవణం పల్లి మండలం కాణిపాక పట్నం సమీపంలో ఉన్న పూతలపట్టు . బెంగళూరు జాతీయ రహదారి పై శుక్రవారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో పిల్లవాడు సహ దంపతులు దుర్మరణం పాలయ్యారు. స్థానిక డిఎస్పి శ్రీనివాస మూర్తి కథనం మేరకు... తిరుపతి నుంచి బెంగళూరు వెళుతున్న కారు (కెఎ 53 ఎంహెచ్ 1858) స్థానిక పట్నం సమీపంలో జాతీయ రహదారిపై వెళుతూ పాల ట్యాంకర్ ను వెనక నుంచి ఢీకొంది. ఈ సంఘటనలో బెంగుళూరు నగరం బసవన్న నగర్ కు చెందిన అద్దంకి అశోక్ బాబు (31), ఆయన భార్య (28), కుమారుడు(2) అక్కడికక్కడే మృతి చెందారు. పోస్టుమార్టం నిమిత్తం క్షతగాత్రులను చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించామని తెలిపారు. చిత్తూరు ఎస్పీ రిశాంత్ రెడ్డి, డీఎస్పీ శ్రీనివాసమూర్తి, ఆర్డీవో రేణుక, తహాశీల్దార్ సుశీలమ్మ, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సైలు హరిప్రసాద్, మనోహర్ సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

నేడు జాతీయ లోక్ అదాలత్

చిత్తూరు అర్బన్ : శనివారం ఉదయం 9 గంటలకు చిత్తూరు జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ న్యాయమూర్తి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ డా. ఇసుకపాటి కరుణ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 12న శనివారం జరగనున్న లోకదాలత్ కార్యక్రమంలో కేసుల పరిష్కారానికి 7 బెంచ్లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. లోక్ అదాలతో కేసులు పరిష్కరించుకోవడం వల్ల కక్షిదాలరులకు సమయం, డబ్బు ఆదా అవుతుందని, అంతే కాకుండా ఇద్దరి మధ్య స్నేహపూర్వం కలుగుతుందన్నారు. బీమా, చిట్ ఫండ్ సంస్థలు, మోటార్ వాహనాల ప్రమాదాలు, చెక్కు బౌన్స్ వంటి కేసులను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

జెడ్‌పి సిఇఒను సన్మానించిన యూనియన్ బ్యాంకు



చిత్తూరుఅర్బన్: యూనియన్ బ్యాంకు స్థాపించి 103 సంవత్సారాలు పూర్తి చేసుకున్న సందర్భం గా బ్యాంకు ఆహ్వానం మేరకు విచ్చేసిన జడ్‌పిసిఇఒ పి.ప్రభాకర్‌రెడ్డిని దుశ్శాలువాతో సన్మానించారు. బ్యాంక్ మేనేజర్ రంగప్రసాద్, అడిషనల్ మేనేజర్ జగన్, అకౌంటెంట్ సవీణ పాల్గొన్నారు. ప్రజల మన్ననలు పొందిన యూనియన్ బ్యాంక్ దినదినాభివృద్ధి చెందాలని సిఇఒ కోరారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన తిరుపతి కరకంబాడి మార్గంలోని తిరుమల నగర్ వద్ద చోటుచేసుకుంది. అలిపిరి పోలీసులు తెలిపిన వివరాల మేరకు మంగళం పరిధిలోని బిటిఆర్ కాలనీలో ఎలమండ్యం గ్రామంలో నివాసం ఉండే లోకేష్ (45)రేణిగుంటలోని భారత్ పెట్రోలియం బంకులు పెట్రోలు పట్టే ఉద్యోగం చేస్తున్నాడు. శుక్రవారం తన విధులు ముగించుకుని రేణిగుంట నుండి బిటిఆర్ కాలనీలో నివాసం ఉండే తన తమ్ముడు ఇంటికి వచ్చే క్రమంలో తిరుమల నగర్ దగ్గర లోకేష్ నడుపుతున్న యూనికాన్ ద్విచక్ర వాహనం(ఏపీ03ఏపీ2192) అదుపుతప్పి కరకంబాడి రోడ్డులోకి వెళ్లడంతో అదే సమయానికి కర్ణాటకకు చెందిన భక్తులు(కేఏ53డి4508)గల వాహనంలో తిరుమల శ్రీవారి దర్శనం చేసుకుని శ్రీకాళహస్తికి వెళ్లే క్రమంలో ద్విచక్ర వాహనాన్ని ప్రమాదవశాత్తు ఢీకొని ద్విచక్ర వాహన దారుడు లోకేష్ పై కారు వెళ్లడంతో అక్కడికక్కడే మరణించాడని తెలిపారు. ఈ ఘటనపై అలిపిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మెగాజాబ్ మేళాలో 125 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్, సిడాప్ సంయుక్తంగా తిరుపతి రూరల్ పద్మావతిపురంలోని ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 125 మంది వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు పొందారని డిఆర్డిఏ పిడి ఏడి జ్యోతి ఓ ప్రకటన లో తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాలో 15 బహుళజాతి కంపెనీలు పాల్గొనగా 242 మంది అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకొని ఇంటర్వ్యూలకు హాజరయ్యారన్నారు. అనంతరం 125 మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు. ఎంప్లాయిమెంట్ అధికారి పల్లవి, ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ ఆనందరావు, జిల్లా నైపుణ్య అభి వృద్ధి అధికారి శ్యామ్మోహన్, ఏపీఎస్ఎస్డిసి, సీడాప్ సిబ్బంది పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు వేగవంతం చేయాలి



ప్రజాశక్తి-బంగారుపాళ్యం: పాఠశాలల్లో నాడు-నేడు పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ సూచించారు. శుక్రవారం మండలంలోని తుంబకుప్పం, తుంబపాల్యం పాఠశాలల్లో.. జగనన్న కాలనీలో పరిశీలించారు.అనంతరం సచివాలయాలను తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో, నాడు-నేడు పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. గ్రామానికి చెందిన కొందరు తమకు ఇంటి స్థలాలు మంజూరు చేయలేదని విన్నవించారు. స్పందించిన కలెక్టర్ స్థలం గ్రామానికి అందుబాటులో ఎక్కడుందో పరిశీలించి నివేదికలు పంపాలని తహసీల్దార్ బెన్‌రాజ్‌ను ఆదేశించారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ మేఘ స్వరూప్, ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ సిరీస్ రెడ్డి, జడ్పీటీసీ సోమశేఖర్, ఎంపీడీవో శ్రీధర్, ఏఈలు గురువారెడ్డి, శ్రీధర్ గుణశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్ద చెరువులో ఆక్రమణల తొలగింపు



ప్రజాశక్తి-శాంతిపురం: మండల పరిధిలోని సోగడబల్ల పెద్ద చెరువులో చెంగుబళ్ళ గ్రామం పొలాలకు వెళ్లే దారిని కొంతమంది ఆక్రమించుకుని అక్రమంగా సాగుచేసుకుంటున్నారని.. ఆక్రమణలను నిరోధించాలని పలుమార్లు రెవెన్యూ అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని చెరుకుబల్ల మాజీ సర్పంచ్ గోపాల్ ఆత్మహత్యాయత్నానికి మంగళవారం పాల్పడ్డాడు. ఆ సమయంలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన రెవెన్యూ అధికారులు శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వే అనంతరం ఆక్రమణలను తొలగించి హద్దులు ఏర్పాటు చేశారు. తహసీల్దారు లోకేశ్వరరావు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు చెంగుబళ్ల గ్రామంలో ఆక్రమణకు గురైన స్థలాన్ని జేసీబీలతో కాలువలు తవ్వించి తొలగించారు. సర్పంచ్ భార్గవి, భాస్కర్, ఆర్ఐ మధు. సర్వేయర్లు సద్దాం హుస్సేన్, వినోద్, పంచాయతీ కార్యదర్శి స్వాతి, వీఆర్వోలు చిన్న రెడ్డప్ప, షఫీవుల్లా, చెంగల్‌రాయుడు, రాజా తదితరులు పాల్గొన్నారు.

చెంగుబళ్లలో ఇంటింటికీ వైద్యసేవలు

ప్రజాశక్తి-శాంతిపురం: మండల పరిధిలోని చెంగుబళ్ల గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వైద్యసేవలు అందించారు. సర్పంచ్ భార్గవి భాస్కర్ మాట్లాడుతూ ప్రజలందరూ వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లో ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్



ద్వారా ఉచితంగా 14 రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేసుకోవచ్చని తెలిపారు. అలాగే 67 రకాల అత్యవసర మందులను వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉంచుతారని పేర్కొన్నారు. అలాగే నెలలో రెండుసార్లు 104 ద్వారా వైద్యులు సచివాలయం పరిధిలోని గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలు, చక్కెర వ్యాధిగ్రస్తులకు, అధిక రక్తపోటు ఉన్నవారికి చికిత్సలు ఉచితంగా అందిస్తారన్నారు. డాక్టర్ వంశీకష్ణ మాట్లాడుతూ నడవలేని వారికి, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ లో శస్త్ర చికిత్సలు చేయించుకొన్న వారికి, క్షయ వ్యాధి మందులు వాడుతున్న వారి ఇంటి వద్దకే వైద్యులు వెళ్లి పరీక్షిస్తారని తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శశికళ, ఏఎన్ఎం జ్యోతి, పంచాయతీ కార్యదర్శి స్వాతి, గ్రామ సచివాలయ సిబ్బంది108, 104, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

అందుబాటులో సచివాలయ ఉద్యోగులు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని వివిధ శాఖల ఉద్యోగులు సచివాలయంలో అందుబాటులో ఉండాలని తహసీల్దారు కుమారస్వామి సూచించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా జిల్లాలో ఈనెల 11 నుంచి మరో రెండురోజుల పాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో తహసీల్దారు శుక్రవారం పలు సూచనలు చేశారు. వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది గ్రామస్థాయిలో వాగులు, వంకలు, చెరువుల వద్ద అప్రమత్తంగా ఉండాలని, నీటినిల్వ సామర్థ్యం ఎప్పటి కప్పుడు పరిశీలిస్తూ పరిసర ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. వర్షాల కారణంగా రెవెన్యూ, విద్యుత్, వైద్య, ఇరిగేషన్, ఇతర సంబంధిత శాఖల వారు అందుబాటులో ఉండాలన్నారు. కార్యమంలో ఎంపీడీవో రాజేంద్ర పాల్గొన్నారు.

వైసీపీలోకి మాజీ సర్పంచ్



ప్రజాశక్తి-బంగారుపాళ్యం: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తుంబపాలెంలో పర్యటిస్తున్న శాసనసభ్యులు ఎం.ఎస్ బాబు ఆధ్వర్యంలో తుంబపాలెం మాజీ సర్పంచ్ బుడగల రాజేంద్రన్ శుక్రవారం వైసీపీ కడువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పాలనలో అన్ని వర్గాలకు సుపరిపాలన అందుతోందని.. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితుడై ఎమ్మెల్యే, స్థానిక నాయకులు సుధాకర్ రెడ్డి, హరి, పురుషోత్తం, దూర్వాసులు అధ్వర్యంలో పార్టీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, జడ్పీటీసీ సోమశేఖర్, కో ఆప్షన్ మెంబర్ ఫిరోజ్ అహ్మద్, మండల ప్రధాన కార్యదర్శి రఘుపతిరాజు, ప్రవీణ్‌రెడ్డి, శరత్ రెడ్డి, జిల్లా సేవాదల్ అధ్యక్షులు కిషోర్‌కుమార్‌రెడ్డి, ఎస్సీసెల్ అధ్యక్షులు నాగరాజా, మంజునాథ్, హిద్దు, ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన టీడీపీ నేతలు



ప్రజాశక్తి-రామకుప్పం: రామకుప్పం మండల పరిధిలోని పంధ్యాలమడుగు పంచాయతీ తెలుగుదేశం పార్టీ నేతలు శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిశారు. ఈ సందర్భంగా మండలంతో పాటు పంధ్యాల మడుగు పంచాయతీలో తెలుగుదేశం పార్టీ అభివద్ధికి కషి చేయాలని.. వైసీపీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేయాలని వారికి చంద్రబాబు నాయుడు సూచించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు విశ్వనాథ్, పార్టీ ముఖ్య నేతలు చంద్రారెడ్డి, పరుశురాం, గంటలప్ప , కిరణ్, హరి, గణపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-ఎస్ఆర్‌పురం: ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఆర్‌పురం తహసీల్దారు షబ్బీర్‌బాషా అన్నారు. శుక్రవారం మండలం లోని ఉడమలకుర్తి పంచాయతీ ఎన్.ఎన్.డి.పురం గ్రామంలో కొండ కాలువను కొందరు తమ స్వార్థం కోసం కాలువను ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టారు. గ్రామస్థులు రెవెన్యూ అధికారులకు సమాచారం అందించడంతో వెంటనే స్పందించిన తహసీల్దారు షబ్బీర్‌బాషా తన రెవెన్యూ సిబ్బందిని తనిఖీ చేయాలని ఆదేశించారు. దీంతో వీఆర్వో సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శి జ్యోత్స్న సంఘటన స్థలాన్ని పరిశీలించి ఆక్రమణకు గురైన కాలువను గుర్తించి జేసీబీతో పునరుద్ధరించారు. ఎవరైనా ప్రభుత్వ భూమిని, కాలువను, శ్మశానాలను ఆక్రమించుకుంటే ప్రభుత్వం దష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమానికి సర్పంచ్ చిట్టి, వీఆర్ఏ మనోహర్, వాలంటీర్లు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యావంతులతోనే సమాజాభివృద్ధి సాధ్యం



బంగారుపాళ్యం: తుంబపాళ్యంలో నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు తదితరులు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: విద్యావంతులతోనే సమాజాభివద్ధి సాధ్యమని పూతలపట్టు శాసనసభ్యులు ఎంఎస్ బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని తుంబపాల్యం గ్రామంలో భారత మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రి భారతరత్న మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ విద్య కోసం ఎన్నో సంస్కరణలు చేపట్టారని ఆయన సేవలు కొనియాడారు. అనంతరం ఆయన చిత్రపటానికి నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, జడ్పీటీసీ సోమశేఖర్, కో ఆప్షన్ మెంబర్ ఫిరోజ్‌అహ్మద్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్‌కుమార్‌రెడ్డి, శరత్‌రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, మైనారిటీ నాయకులు చాన్‌బాషా , వైసీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వెదురుకుప్పం: జాతీయ విద్యా దినోత్సవాన్ని డా।।వైఎస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ అన్నపూర్ణ శారద మాట్లాడుతూ విద్యతోనే సమాజంలో గుర్తింపు.. గౌరవం ఉంటుందని తెలిపారు. విజ్ఞానం పెరిగితే సమాజం అభివద్ధి చెందుతుందన్నారు. కళాశాల తెలుగుశాఖ అధ్యక్షులు డాక్టర్ భీమ మోహనరావు మాట్లాడుతూ సమాజాన్ని మంచి మార్గంలో నడిపించడానికి విద్య ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రభాకర్‌రావు, కోఆర్డినేటర్ డా.వెంకటేష్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్వేటినగరం: విద్యతోనే ఉన్నతమైన ఆలోచనలు వస్తాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.విజయులురెడ్డి అన్నారు. శుక్రవారం కార్వేటినగరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మౌలానా అబ్దుల్ కలాం అజాద్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరయోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ విద్యా దినోత్సవాన్ని రుపుకుంటున్నామన్నారు. దేశీయ విద్యా వ్యవస్థకు చేసిన సేవతో ఆయనకు భారతరత్న పురస్కారం అందించారని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలసుబ్రమణ్యం ఆచారి, అధ్యాపకులు డాక్టర్ సి.ఎస్. లత, బాబు, కార్తీక్, స్వామి శివయ్య, మణికంఠన్, ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత ఉర్దూ పాఠశాల లో శుక్రవారం మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు తుకారం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎంఈవో సాయిలీల మాట్లాడుతూ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ దేశంలో విద్యాభివద్ధికి బాటలు వేశారని.. భారతదేశానికి మొదటి విద్యా శాఖ మంత్రిగా పనిచేశారని తెలిపారు. అలాగే కడపనత్తం, బైరెడ్డిపల్లి బాలుర, బాలికల పాఠశాలల్లో, ములతిమ్మేపల్లి, నెల్లిపట్ల, బెలుపల్లి, లక్కనపల్లి, పెద్ద చలారగుంట, తీర్థం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమాలను నిర్వహించారు.

అవినీతికి దూరంగా ఉపాధి పనులు



ఉపాధి పనుల వివరాలను తెలుసుకుంటున్న పీడీ చంద్రశేఖర్

ప్రజాశక్తి-పలిచెర్ల: అవినీతికి దూరంగా ఉపాధి పనులు చేపట్టాలని పీడీ చంద్రశేఖర్ సూచించారు. శుక్రవారం పులిచెర్ల మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉపాధి సామాజిక తనిఖీ బహిరంగసభ జరిగింది. పులిచెర్ల మండలంలో 2020-21, 2021-22 సంవత్సరాల్లో జాతీయ ఉపాధి హామీ పథకంలో రూ.30.6 కోట్లతో చేపట్టిన 4,763 పనులపై గత నెల 27న క్షేత్రస్థాయిలో సామాజిక తనిఖీలు చేపట్టి బహిరంగసభలో వివరాలు వెల్లడించారు. డ్వామా పీడీ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో ట్రంచ్‌ల ఏర్పాటు, రోడ్లకు ఇరువైపులా మొక్కల పెంపకం, మామిడి మొక్కల పెంపకం తదితర పనులు ముమ్మరంగా సాగాయన్నారు. పథకం ద్వారా రైతులు వ్యవసాయ రంగంలో అభివద్ధి చెందారని, కూలీల వలసల నివారణ తగ్గిందని తెలిపారు. సిమెంటు రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం సరఫరా చేసిన సిమెంటు బస్తాల్లో జరిగిన తేడాలపై పూర్తిస్థాయి విచారణ చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం సరఫరా చేసిన సిమెంటు బస్తాల్లో అవకతవకలు జరిగినట్లు తేలితే సంబంధిత అధికారులపై చర్యలుంటాయన్నారు. సామాజిక తనిఖీలు పారదర్శకంగా జరిగినట్లు పీడీ తెలిపారు. ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, జిల్లా విజిలెన్స్ అధికారిణి భాగ్యలక్ష్మి, ఏపీడీ శ్రీనివాసులు, ఎంపీడీవో సుగుణమ్మ, ఏపీవో షౌకత్ అలీ, జేఈ కష్ణయ్య, టీఎలు మోహన్, త్రినాథ్, కీర్తి, మహేంద్ర, డీఆర్పీలు నాగరాజు, మనోహర్, శివప్రసాద్, నాగేంద్రబాబు, ఓబులేసు, పెంచల ప్రసాద్, మహేష్ , ప్రజలు పాల్గొన్నారు.

వి.కోటలో రోడ్డు విస్తరణ జరిగేనా..!



ఎంపీ రెడ్డెప్పకు తీర్మాణ పత్రాలను అందిస్తున్న ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-వి.కోట: అంతర్రాష్ట్ర సరిహద్దు మండలమైన వి.కోటకు మంజూరైన బైపాస్ రోడ్డును కర్ణాటక రాష్ట్రం వైపు మళ్లించడాన్ని నిరసిస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో వి.కోట జేఏసీ నేతలు గత 16 రోజులుగా ఆందోళన చేస్తున్నారు. వి కోట పట్టణం దినదినాభివద్ధి చెందుతుండటంతో వాహనాల రద్దీ అధికమైంది. వీటిని అధిగమించేందుకు దశాబ్దకాలంగా పాలకులు తమ ప్రయత్నాలు కొనసాగించి వి.కోటకు బైపాస్ రోడ్డు మంజూరు చేయించుకున్నారు. మదనపల్లి-కష్ణగిరి జాతీయ రహదారిని నాలుగు లైన్ల రోడ్డుగా చేసేందుకు నిధులు మంజూరయ్యాయి. వి కోట పట్టణం మీదుగా వెళ్లే జాతీయ రహదారిలో రోడ్డు విస్తరణ చేపడితే ప్రముఖ వ్యాపార కేంద్రమైన వి.కోటలో భవనాలు, దుకాణాలు పూర్తిగా దెబ్బతింటాయన్న ప్రజల విజ్ఞప్తి మేరకు ఇటీవల నేషనల్ హైవే అధికారులు వి.కోట బైపాస్ రోడ్డు నిర్మాణానికి రూ.100 కోట్లు విడుదల చేశారు.

వ్యాపారులకు అనుకూలంగా ప్రతిపాదనలు

వి.కోట మండల సరిహద్దు కర్ణాటక రాష్ట్రానికి చెందిన అధికార బీజేపీ నేతలు తమ పలుకుబడిని ఢిల్లీస్థాయిలో ఉపయోగించి వి.కోటకు మంజూరైన బైపాస్ రోడ్డును కర్ణాటక రాష్ట్రంలోని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా ప్రతిపాదనలు మార్చేశారు. కోలారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కర్ణాటక రాష్ట్ర రెవెన్యూ అధికారులు బైపాస్ రోడ్డు వెళ్లే గ్రామాలను గుర్తించి భూముల సేకరణకు చర్యలు చేపట్టారు. విషయం తెలిసిన వి.కోట అఖిలపక్షం నేతలు గత పదహారు రోజులుగా స్థానిక అంబేద్కర్ కూడలిలో ఆందోళనలు.. నిరసనలు కొనసాగిస్తున్నారు.

ఢిల్లీ జంతర్ మంతర్‌కు జేఏసీ నేతల పయనం

అఖిలపక్ష జేఏసీ నేతలు వి.కోట మండలానికి మంజూరైన బైపాస్ రోడ్డును ప్రజల ఆకాంక్ష మేరకు వి.కోట మీదుగా బైపాస్ వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకష్ణా రెడ్డి, ఎంపీ రెడ్డెప్ప, జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్యే వెంకటేగౌడతో పాటు జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులను కలిసి వినతులు సమర్పించారు. వి కోట మండలంలోని తొమ్మిది పంచాయతీలను కలుపుతూ గతంలో ఇచ్చిన ప్రతిపాదనల మేరకు బైపాస్ రోడ్డు వెళ్లే విధంగా పార్టీలకతీతంగా అన్ని గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ ఏకగ్రీవ తీర్మాణాలు చేసి సమస్య పరిష్కరించాలని ప్రభుత్వానికి పంపారు. ప్రజల సహకారంతో ఆందోళనల ద్వారా సమస్య పరిష్కరించేంత వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని జేఏసీ నేతలు తెలిపారు. అవసరమైతే ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఆందోళనలు చేపట్టి తమ సమస్యను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దష్టికి తీసుకెళ్లేందుకు నేతలు సిద్ధమవుతున్నారు. వి.కోటకు మంజూరైన బైపాస్ రోడ్డును కర్ణాటకకు మళ్లించకుండా యథావిధిగా పాత ప్రతిపాదనలను అమలు చేసే విధంగా రాష్ట్రంలోని నాయకులు ఢిల్లీ పెద్దలపై ఒత్తిడి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు .

జగనన్న ఇళ్లు..పేదలందరికీ కన్నీళ్లు



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: వైసీపీ ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఇళ్ళు పేదలందరికీ కన్నీళ్లు తెప్పిస్తున్నాయని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి వినుత కోటా ఎద్దేవా చేశారు. జగనన్న, టిడ్కో ఇళ్ల అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, నాయకులకు కాసులు కురిపిస్తున్నాయని ఉద్ఘాటించారు. 'జగనన్న ఇల్లు పేదలందరికీ కన్నీళ్లు' పేరిట జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం వినుత కోటా నివాస గృహంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 12, 13, 14 తేదీల్లో జగనన్న కాలనీలు, టిడ్కో ఇళ్ల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టబోతున్నామని తెలిపారు. దండి రాఘవయ్య, రవి కుమార్ రెడ్డి, మణికంఠ, గిరీష్, తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి(మంగళం): రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో జగనన్న ఇళ్ల నిర్మాణంలో జరిగిన స్కాంను ప్రజలకు తెలుపుతూ వాస్తవా లను వెలుగులోకి తెస్తామని జనసేన పార్టీ చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ స్పష్టం చేశారు. శుక్రవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ జగనన్న ఇళ్ల నిర్మాణం నవరత్నాల్లో రాలిపోయే రత్నంగా అభివర్ణించారు.జనసేన పార్టీ తిరుపతి పట్టణ అధ్యక్షులు రాజారెడ్డి, ఉపాధ్యక్షులు బాబ్జి, రాష్ట్ర కార్యదర్శి సుభాషిని, జిల్లా అధికార ప్రతినిధి కీర్తన, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ



ప్రజాశక్తి-పలమనేరు: పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గహంలో రవి ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా 80 మంది విద్యార్థినులకు దుప్పట్లను ఆ సంస్థ అధ్యక్షులు పూసల రవి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు తమ సంస్థ నుంచి కొన్నేళ్లుగా సేవా కార్యక్రమాలను అందిస్తున్నామని తెలిపారు.విద్యార్థులు సంస్థ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలని కోరారు. అడ్వకేట్ మమత, వార్డెన్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యంతో ముందుకు సాగితే విజయం తథ్యం



గూడూరు రూరల్: ఓ లక్ష్యంతో ముందుకు సాగితే విజయం తథ్యమని గూడూరు అడిషనల్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ పి.లోకనాథం అన్నారు. ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా గూడూరు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ సేవలపై అవగాహన కార్యక్రమాన్ని శుక్ర వారం గూడూరులోని సెయింట్ మేరీస్ జూనియర్ కాలేజీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష సాధనతో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఏదో ఒక రంగంలో గుర్తింపు తెచ్చుకునేలా విద్యార్థులు ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మహబూబ్ భాషా, అరవ పార్వతయ్య, పీఎల్వీ జి.రామసుబ్బయ్య, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం కొనివ్వలేదని ఆత్మహత్య



ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: తనకు ద్విచక్రవాహనం కొనివ్వలేదని డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బైరెడ్డిపల్లి మండలంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని దేవ దొడ్డి గ్రామానికి చెందిన కార్తికేయ, సరిత దంపతుల రెండో కుమారుడు రాజేష్‌కుమార్ గత రెండు రోజులుగా ద్విచక్రవాహనం కొనివ్వాలని తల్లిదండ్రులను కోరాడు. అయితే ఆర్థిక స్థోమత లేకపోవడంతో డిగ్రీ పూర్తి అయ్యాక కొనిస్తామని చెప్పడంతో మనస్థాపానికి గురై పెద్ద చెరువు లో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. సీఐ అశోక్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏనుగు మృతి కేసులో ఇద్దరి అరెస్టు



ప్రజాశక్తి-పలమనేరు: వి.కోట మండలం గోనుమాకులపల్లి పంచాయతీ నాగిరెడ్డిపల్లి గ్రామ సరిహద్దులోని తోటకనుమ బీటులో ఈనెల ఒకటో తేదీన విద్యుదాఘాతంతో ఏనుగు మృతి చెందిన విషయం తెలిసిందే. ఏనుగు చనిపోయిన కేసులో పరారీలో ఉన్న ముద్దాయిలను అరెస్టు చేసి శుక్రవారం రిమాండుకు పంపినట్లు పలమనేరు ఫారెస్ట్ రేంజర్ నయీం అలీ తెలిపారు. నాగిరెడ్డిపల్లికి చెందిన చిన్న ఎల్లప్ప కుమారుడు సురేష్, చిన్నాన్న కుమారుడు కష్ణప్పలను అరెస్టు చేశారు. సంఘటన స్థలంలో వారి వద్ద నుంచి రెండు ఏనుగు దంతాలు, అల్యూమినియం బైంటింగ్ వైరు, పార, గడ్డపారలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సి.రమేష్, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా యూనియన్ బ్యాంక్ ఆవిర్భావ దినోత్సవం



ప్రజాశక్తి - పెద్దపంజాణి: యూనియన్ బ్యాంక్ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం పెద్దపంజాణి ఆ శాఖలో ఘనంగా నిర్వహించారు. మేనేజర్ వంశీ భరత్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ యూనియన్ బ్యాంకు 104 ఏళ్లగా సేవలు అందిస్తోందన్నారు. రైతులకు వ్యవసాయ, బంగారు, వ్యక్తిగత రుణాలు ఇస్తున్నామని తెలిపారు. ప్రజలు, రైతులు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యమంలో బ్యాంకు ఆర్డీవో రాహుల్ కరబ్, క్యాషియర్ దామోదర్, క్లర్క్ యశ్వంత్, భార్గవి, బ్యాంకుమిత్రలు హరి, నాగరాజు, డ్వాక్రా సభ్యులు, సంఘమిత్రలు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం



ప్రజాశక్తి-కార్వేటినగరం: మండలంలోని ఆర్కేవీబీ పేట పంచాయతీ ఇందిరా కాలనీలో తాగునీటి మోటార్ కాలిపోవడంతో తాగునీటి సమస్యకు పరిష్కారం చూపారు. బుధవారం తాగునీటి సమస్య ఉందని తెలిసిన వెంటనే బోరు మోటార్లను మరమ్మతులు చేయించారు. రైతు బోరు నుంచి తాగునీరు అందించారు. గురువారం ట్యాంకర్లతో నీటిని పంపిణీ చేశారు.

అక్రమ మద్యం స్వాధీనం: ఇద్దరి అరెస్టు

ప్రజాశక్తి-పూతలపట్టు: మండలంలోని బండపల్లి గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఓ మహిళను అరెస్టు చేసి ఆమె నుంచి 51 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొన్నట్లు ఎస్ఐ హరిప్రసాద్ తెలిపారు. కేసు నమోదు చేసి రిమాండుకు పంపినట్లు పేర్కొన్నారు. అదే గ్రామంలో నాటు సారా అమ్ముతున్న మరో మహిళను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఆమె వద్ద 4 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు



ప్రజాశక్తి - పలమనేరు: కుర్మాయి రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం వరి, వేరుశనగ పంటలలో యాజమాన్య పద్ధతులు, భూసార పరీక్షలు, సమగ్ర ఎరువుల యాజమాన్యంపై జిల్లా వనరుల కేంద్రం, చిత్తూరు ఆత్మ వారిచే రైతు శిక్షణ కేంద్రం డీడీఏ గోపాల్ రైతులకు శిక్షణ అందించారు. అనంతరం మేటి రైతు రమణమ్మ పండిస్తున్న ప్రకతి వ్యవసాయం వరి పంటను సందర్శించి అభినందించారు. కార్యక్రమంలో ఏవో సంధ్య, సర్పంచ్ చెంగమ్మ, జగన్మోహన్ రెడ్డి, రైతు భరోసా కేంద్రం సిబ్బంది స్పందన, మహేష్ పాల్గొన్నారు.

నూతన తరగతి గదుల నిర్మాణానికి భూమిపూజ



ప్రజాశక్తి-రొంపిచెర్ల: మండలంలో పెద్దమల్లెల నడింపల్లి హైస్కూల్‌లో నాడు- నేడు కింద నూతనంగా అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి, జడ్పీటీసీ ఈశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కషితో రూ.72 లక్షల నిధులతో అదనపు తరగతి గదులు నిర్మిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నూలు రెడ్డెప్ప, సింగల్ విండో అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీధర్, ప్రేమానందం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

స్కిల్‌హబ్‌తో యువతకు ఉద్యోగావకాశాలు



ప్రజాశక్తి-పలమనేరు: నైపుణ్యాభివద్ధి పెంపొందించడంతో యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని.. ఎమ్మెల్యే యన్.వెంకటేగౌడ అన్నారు. శుక్రవారం పట్టణంలోని యస్.వి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నైపుణ్యాభివద్ధి కేంద్రాన్ని (స్కిల్ హబ్) ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా కళాశాలలో యువతకు శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల గదులను ఆయన పరిశీలించారు. అనంతరం కళాశాల ప్రాంగణం లో మొక్కలు నాటారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నైపుణ్యాభివద్ధి కేంద్రాలతో నిరుద్యోగ యువతకు మూడు నెలల పాటు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తామని తెలిపారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ పవిత్ర మురళీకష్ణ, వైస్ ఛైర్మన్లు చాన్మకమాల్, కిరణ్ కుమార్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి మురళీకష్ణ, పట్టణ కన్వీనర్ ఎస్ కె ఎస్ జాఫర్, గంగమ్మ గుడి ఛైర్మన్ నరేష్, ప్రజాప్రతినిధులు డిగ్రీ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.